## ప్రజానేత కడియంను ఆశీర్వదించండి



ప్రచారంలో కడియం కూతుళ్లు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 16 : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కడియం కూతుళ్లు ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంమలోని ఇప్పగూడం, సముద్రాల గ్రామాల్లో కడి యం కావ్య, రమ్య, దివ్య ఇంటింటా ప్రచారం చేశారు. ఈ నెల 20న జరిగే కేసీఆర్ భహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. క్లస్టర్ ఇన్‌చార్జి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకన్న, సర్పంచ్ పరశురాములు, ఉప సర్పంచ్ ఇమ్మడి హరిప్రసాద్, యాదగిరి, కుమారస్వామి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దపెండ్యాల విద్యార్థుల ఎంపిక

ధర్మసాగర్, నవంబర్ 16: మండలంలోని పెద్దపెడ్యాల జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం బత్తిని రాజేందర్ తెలిపారు. ఈ నెల 9న డోర్నకల్‌లో జరిగిన అండర్-14 బాలుర ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలు జరిగాయి. జిల్లా టీంలో పాల్గొని అడిన ఎదునూరి సన్ని, ఎండీ అయాన్ పాషా ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 17 నుంచి 19 వరకు గద్వాల పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను పీఈటీ సుధాకర్, సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, ఎంపీటీసీ ఆకారపు నాగయ్య, మాజీ సర్పంచ్ స్రవంతి, ఎస్ఎంసీ చైర్మన్ కిశోర్, ఉప సర్పంచ్ శివకర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తా

- 3 గంటల కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- షాపల్లి, అవుసులతండాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమాశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, నవంబర్ 16 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదిస్తే, నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా పని చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని షాపల్లి, ముగ్దుంతండా శివారు అవుసులతండాలో గురువారం నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమావేశాలకు సర్పంచ్‌లు మండల ఆండాలు, బానోత్ లక్ష్మి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని షాపల్లి, అవుసులతండా గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. షాపల్లి, అవుసులతండా గ్రామాలకు రోడ్ల సౌకర్యాన్ని కల్పిస్తానన్నారు. గ్రామాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు తమ ఎమ్మెల్సీ నిధుల నుంచి ఫండ్ మంజూరు చేయించి నూతనంగా కమ్యూనిటీ భవనాలను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. షాపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని తన నిధులతో పూర్తి చేయిస్తానని శ్రీహరి హామీ ఇచ్చారు. తనకు ఒక సారి అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా పని చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు, రైతుబీమా, 24 గంటల వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నదని రైతు రాజ్యం కోసం బీఆర్ఎస్ కారుగుర్తుకే ఓటు వేయాలని శ్రీహరి కోరారు. ఈ నెల 30న నిర్వహించనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. తన గెలుపునకు అన్ని కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మద్దతు పలకాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, ఒబులాపూర్ సర్పంచ్ నీరజారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చిలువేరు శివయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, బీ స్వామినాయక్, మాజీ ఎంపీపీ అయోధ్య, సుధాకర్ బాబు, పెండ్లి స్వామి, మండల నాయకులు ఎండీ ముజీబ్, దర్గయ్య, సోమయ్య, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి

- జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి
- ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు



చిల్పూరు : రాజవరంలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి

చిల్పూరు, నవంబర్ 16 : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కోరారు. మండలంలోని రాజవరంలో గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే నవంబర్ 20న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మారెపల్లి శ్యామ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల సూర్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రమేశ్, మండల ఎస్సీ సెల్ నాయకుడు రాజు, మండల బేడ బుడిగ జంగాల మండలాధ్యక్షుడు రాజు, మాజీ ఉప సర్పంచ్ మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, కొమురయ్య, ప్రశాంత్, మల్లయ్య, మల్లయ్య, శ్రీను తదితురులు పాల్గొన్నారు.

**మల్కాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం..**

మండలంలోని మల్కాపూర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడ్లవెల్లి కృష్ణారెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నవంబర్ 20న నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు ఆలయ చైర్మన్ పీ శ్రీధర్‌రావు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పీ రంజిత్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రమేశ్, మండల మాజీ అధ్యక్షుడు గుర్రపు వెంకటేశ్వర్లు, ఆలయ మాజీ చైర్మన్ సంపత్‌రెడ్డి, మండల యూత్ నాయకుడు అశోక్, గ్రామ సర్పంచ్‌లు మానస, అంజలిదేవీరవీందర్‌రెడ్డి, రూప్లానాయక్, రవీందర్, రజితారవీందర్, రఘుపతి, దివాకర్‌రెడ్డి, ప్రణితాప్రదీప్‌కుమార్, స్వప్నా వెంకటేశ్, ఎంపీటీసీలు నర్సింహులు, ఐల్లమ్మ-ఎల్లయ్య, గ్రామ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, రాజయ్య, రవీందర్, శ్రీనివాస్, ప్రవీణ్, జయపాల్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, దయాకర్, స్వామి, మాజీ సర్పంచ్‌లు భూక్యా సుధాకర్, రామదాసు, సుధాకర్, వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

**జోరుగా సాగిన బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం..**

జఫర్‌గఢ్: బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండల కేంద్రమైన జఫర్‌గఢ్, వడ్డెగూడెం, తమ్మడపల్లి(ఐ), తిమ్మాపూర్, సాగరం, తిడుగు గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి(ఐ)లో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఎంపీపీ రడపాక సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని సుదర్శన్ కోరారు. మండలంలోని జఫర్‌గఢ్, తిమ్మాపూర్, సాగరం, తిడుగు, తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు ఆయా గ్రామాల క్లస్టర్ ఇన్‌చార్జిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు గాదెసాక సుధాకర్‌బాబు, మోహన్‌రావు, మండల నాయకులు యాకయ్య, మొగిలి, ఎండీ నజీర్, సారంగం, ఇన్నారెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, హరిప్రసాద్, రాజు, కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : తమ్మడపల్లి(ఐ)లో ..



రఘునాథపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు

**కడియం గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం**

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో గ్రామ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సదంర్భంగా సీఎం కేసీఆర్ గతేడాదిగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కొత్తగా మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను గడుప గడుపకూ ఓటర్లకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మారుజోడు రాంబాబు, యూత్ మండలాధ్యక్షుడు హరీశ్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎండీ భాషుమియా, భిర్రు మధు, మల్కపురం అన్వేశ్, గూడ కిరణ్, మధు, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

**కడియం గెలుపు కోసం ఇంటింటా ప్రచారం..**

ధర్మసాగర్: స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం చేశారు. మూడో సారి కేసీఆర్ సీఎం అయితే ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ఓటర్లుకు వివరించారు. కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్ర చారంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబెల్లి శరత్‌చంద్ర ప్రసాద్, మామిడి రవీందర్ యాదవ్, రాజమణి, చిర్ర కవిత, అనిల్, యాకూబ్, ఎంపీటీసీలు శోభ, సునీత, సోమక్క, శేశిరేఖ, నాగయ్య, రాజయ్య యాదవ్, వనమాల, నాయకులు పాల్గొన్నారు.

**మల్లక్‌పల్లెలో ఇంటింటా ప్రచారం..**

ధర్మసాగర్: మండలంలోని మల్లక్‌పల్లె గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ మునిగెల రాజు ముధిరాజ్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఏఎంసీ వైస్ చైర్మన్ కరంచంద్, ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, సుధాకర్, అమరేందర్ రెడ్డి, రవీందర్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బహిరంగ సభను విజయవంతం చేయాలి..**

వేలేరు: ఈ నెల 20న స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు భారీగా తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని వేలేరు జడ్పీటీసీ చాడ సరితారెడ్డి కోరారు. ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు.. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రతి మహిళకు కుంకుమ బొట్టు పెట్టి సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజలకు బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఓటు వేసి గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందేలా పరమేశ్వరి, గ్రామ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, ఎంపీటీసీ బత్తుల జ్యోతి, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



మహిళకు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ సరితారెడ్డి



ధర్మసాగర్: ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు